క్లుప్తంగా

ఎంఈఓకు సన్మానం



ఆత్మకూర్: మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన కొండాపురం బాలరాజును శనివారం నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బాలికల ఉన్నత పాఠశాల జీహెచ్ఎంగా కొనసాగుతున్న బాలరాజు ఎంఈఓగా పదోన్నతి పొందడం అభినందనీయమని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, తబస్సూంమోసీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, షరీఫ్, సీఆర్పీ సౌమ్యరాణి తదితరులు ఉన్నారు.

ఎంఈఓ, ఎస్ఐకి..

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండల ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన హనుమంతును శనివారం మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సత్యం, జయకృష్ణన్, గంగాధర్ యాదవ్ శాలువాతో సన్మానించారు.

రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో..



పాన్‌గల్: డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని శనివారం మండల కేంద్రంలో రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రెడ్డి సేవా సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలని వారు కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు దేవిరెడ్డి, దామోదర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేర్వారెడ్డి, అచ్యుతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవో 25ను సవరించాలి

వనపర్తి టౌన్: జీవో నంబర్ 25ను సవరించి అశాస్త్రీయ సర్దుబాటును నిలిపివేయాలని ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేసినట్లు కమిటీ ప్రతినిధులు శనివారం తెలిపారు. బదిలీ అయిన, రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసేలా చూడాలని విన్నవించినట్లు ఆ సంఘం నేతలు వివరించారు.

పార్ట్ టైం లెక్చరర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

పాన్‌గల్: క్లాసులతో సంబంధం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పార్ట్‌టైం లెక్చరర్లకు కాంగ్రెస్ మేనిఫెస్టో, అలవెన్సులు అమలు చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో శనివారం పాన్‌గల్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్ట్ టైం లెక్చరర్లు అందరికీ ఒకే విధంగా న్యాయం చేయాలని, క్లాసులు ఎక్కువ, తక్కువ పేరుతో విభజించొద్దని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డా.రవీందర్‌గౌడ్, డా.ఎర్రం నాగేంద్రం, డా.కుమారస్వామి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



వనపర్తి రూరల్: మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన గర్భిణి మాసమ్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. పెబ్బేరు ఆస్పత్రికి చెందిన అంబులెన్స్ ఇంటికి వచ్చేలోపు గర్భిణికి నొప్పులు ఎక్కువ కావడంతో వెంటనే స్పందించిన సిబ్బంది ఈఎంటీ శ్రీధర్, పైలట్ ఖాజా అంబులెన్స్ లోనే మహిళకు సాధారణ ప్రసవం చేయగా.. మగబిడ్డకు జన్మనిచ్చింది. అంబులెన్స్ సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తల్లి, బిడ్డను వనపర్తి ఎంసీహెచ్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు సిబ్బంది తెలపారు.

నేడు వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం

అమరచింత: జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నిర్మాణ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రహం తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య హాజరవుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చిస్తారని తెలిపారు. ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

- సింగిల్‌విండో అధ్యక్షుడు వాసుదేవారెడ్డి
- కొత్తగా మూడు ఫర్టిలైజర్ షాపుల ఏర్పాటుకు తీర్మానం



మాట్లాడుతున్న చైర్మన్ వాసుదేవారెడ్డి

కొత్తకోట రూరల్: రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు ఇవ్వడంతో పాటు వారి సంక్షేమమే లక్ష్యంగా పీఏసీఎస్ పనిచేస్తుందని పామాపురం సింగిల్ విండో అధ్యక్షుడు కొంతం వాసుదేవారెడ్డి అన్నారు. మండలంలోని విలియంకొండ గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం సీఈఓ రాఘవేందర్‌రెడ్డి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. కార్యక్రమానికి పీఏసీఎస్ అధ్యక్షుడు వాసుదేవారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఏడాది రైతులకు ఇబ్బందులు లేకుండా పంటలకు కావాల్సిన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచి పూర్తిస్థాయిలో సరఫరా చేస్తున్నామని తెలిపారు.

రుణాలు చెల్లించాలి

వ్యవసాయం నిమిత్తం తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలన్నారు. రుణమాఫీ అయిన రైతులకు కొత్తగా రుణాలు ఇస్తున్నామని తెలిపారు. చర్లపల్లి, అప్పరాల, పామాపురం గ్రామాల్లో ఇదివరకే పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులు నిర్వహిస్తుండగా.. కొత్తగా రామకృష్ణాపురం, మిరాసిపల్లి, విలియంకొండ గ్రామాల రైతులు తమ గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను సింగల్‌విండో వారు అందుబాటులో ఉంచాలని కోరగా అందుకు పీఏసీఎస్ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. మూడు గ్రామాలకు ఫర్టిలైజర్ షాపులకు అనుమతి ఇవ్వడంతో పాటు అప్పరాల గ్రామంలో సొసైటీ తరఫున షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుకు, అప్పరాల గ్రామంలో ఫర్టిలైజర్ గోదాం నిర్మాణ పనులు పూర్తి కావడంతో నిధులు మంజూరు చేయుట గురించి తీర్మానం చేశారు. అనంతరం వివిధ కంపెనీ ప్రతినిధులతో రైతులకు వరిసాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు దేశి వెంకటయ్య, డైరెక్టర్లు నీలవర్ధన్‌రెడ్డి, గిన్నె శ్రీనివాస్‌రెడ్డి, విష్ణునాయుడు, శ్రీనివాసులు, నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మిషేక్, సాయిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, విక్రమ్‌సింహారెడ్డి, జగతి, రాఘవేంద్రగౌడ్, గోపాల్, సిద్ధయ్య, పీఏసీఎస్ సిబ్బంది సురేష్, శ్రీనివాస్, నిరంజన్, రైతులు పాల్గొన్నారు.

పరిహారం అడిగితే కేసులు పెడతారా?



మాట్లాడుతున్న నాయకులు

ఖిల్లాఘనపురం: ఏళ్లుగా పంటలు పండించి గణపసముద్రం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తమ పొలాలకు పరిహారం చెల్లించాలని కోరిన రైతులపై కేసులు పెట్టిస్తారా అని మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సామ్యనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. పరిహారం అందించిన తర్వాతే గణపసముద్రం రిజర్వాయర్ పనులు చేపట్టాలని ఇటీవల చెరువులో భూములు మునిగిన రైతులు పనులను అడ్డుకున్నారు. ఈ విషయమై శనివారం ఐబీ ఏఈ వెంకటేశ్వర్లు ఎస్ఐ సురేష్‌గౌడ్ రైతులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణం కన్న ఎక్కువగా చూసుకునే భూములు పోతున్నాయని తెలిసి కనీసం పరిహారం ఎంత ఇస్తారో చెప్పాలన్న రైతులపై కేసులు పెడతారా అంటూ ప్రశ్నించారు. అలుగు ఎత్తు ఎంత పెంచుతున్నారు.. దాని వల్ల ఎన్ని ఎకరాలు అదనంగా నీటిలో మునుగుతున్నాయనే విషయాలు రైతులకు వివరించాలని కోరారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో బుచ్చిబాబుగౌడ్, అంజనేయులుగౌడ్, సింగోటం, రాఘవేందర్‌రెడ్డి, క్యామ వెంకటేష్, గౌడుగు సత్యం, బాల్‌రెడ్డి, గోపాల్, రాంచెంద్రి, ప్రతాప్ పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల



వీపనగండ్ల: మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లోని ఓటర్ల తుది జాబితాను ఆయా పంచాయతీల వద్ద శనివారం ప్రదర్శించినట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం 14 గ్రామ పంచాయతీల్లో 23,279 మంది ఓటర్లు ఉండగా.. పురుషులు 11,728, మహిళ ఓటర్లు 11,550, ఇతరులు 1 ఉన్నారని వెల్లడించారు.

పీఆర్టీయూ టీఎస్ కమిటీ ఎన్నిక

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారిగా రామచంద్రయ్య, పరిశీలకుడిగా నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అధ్యక్షుడిగా వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శిగా నాయిని విష్ణువర్ధన్‌నాయుడు, అసోసియేట్ అధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా నరేష్, సుధాకర్, దామోదర్ బాబు, పృథ్వీమాత, కార్యదర్శులుగా ప్రదీప్, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్, లావణ్య ఎంపికయ్యారు. ఈ కమిటీకి రెండేళ్ల కాలపరిమితి ఉంటుందని వారు తెలిపారు.

భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



దివ్యాంగ బాలుడికి ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు

ఖిల్లాఘనపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో పలు సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులు భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జయశంకర్, వైద్యాధికారి పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యాంపు నిర్వహించి, వారికి ఫిజియోథెరపీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చెవి, మెడలు, కాళ్లు, చేతులు ఇలా పలు వికలత్వంతో ఇబ్బంది పడుతున్న దివ్యాంగులు కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవడంతో పాటుగా వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఆర్‌పీఎస్ ఉపాధ్యాయులు రజిత, మల్లేశ్వరి, ఎమ్మార్సీ సిబ్బంది అర్జున్, ఆయా లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి



ఖిల్లాఘనపురం: మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సుగుణను శనివారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, దేవిజానాయక్, దామోదర్‌రెడ్డి, నాగేశ్వర్, డాక్టర్ నరేందర్‌గౌడ్, కాంగ్రెస్ సోషల్‌మీడియా కన్వీనర్ దేవన్న, మున్నూరు జయకర్‌తో పాటుగా పలువురు నాయకులు ఆమెను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండల ప్రజలకు రెవెన్యూ పరమైన సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు రవీందర్‌గౌడు, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్‌నాయక్, నర్సింహారెడ్డి, బాల్‌రాజ్, నాగేందర్‌గౌడు, రామ్ శర్మ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండలస్థాయి క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. వీరు త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా డీవైఎస్ఓ సుదీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జురేంధర్‌రెడ్డి హాజరై జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటుగా క్రీడల్లోను రాణించాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పీడీ తిరుపతి, ఇందిర, శైని జేమ్స్ పీఈటీలు దేవేందర్, వెంకటేష్, చందర్, చిట్టి, విజయలక్ష్మి, బాబా, అనిల్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ సభ్యుల నియామకం

ఆత్మకూర్: పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు లోక్‌అదాలత్ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు దివాన్జీ అశోక్‌రావు, వై విజయభాస్కర్‌రెడ్డిని నియమించారు. శనివారం నిర్వహించిన మెగాలోక్ అదాలత్ సందర్భంగా బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులు ఉత్తర్వులను వెలువరించారు. విలువైన సమయం వృథా కాకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదుర్చేందుకు కృషి చేస్తామని వారన్నారు. ఈసందర్భంగా అశోక్‌రావు, విజయభాస్కర్‌రెడ్డిని న్యాయవాదులు వై తిప్పారెడ్డి, జీకే రాములు, నారాయణగౌడ్, రామేశ్వర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, బీవీ రత్నం, ముక్తేశ్వర్, శంకర్‌లింగం, ఏపీ రాజేందర్, కృష్ణ, కిషోర్, విజయ్‌కుమార్, అశోక్‌గౌడ్, అబ్రహం, మన్యం, వినోద్, వర్కటం శ్రీనివాస్‌రెడ్డి, లోక్‌అదాలత్ సిబ్బంది రూప, రాణి, విద్యావతి అభినందించారు.

పోరాట వీరుడు భగత్‌సింగ్



వనపర్తిలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: భారతదేశ స్వాతంత్య్రం కోసం ఉరితాడును ముద్దాడిన పోరాట వీరుడు షహీద్ భగత్‌సింగ్ అని సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐటీయూసీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్, నాయకంటి నరసింహశర్మ, శ్రీరామ్, గోపాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్.గోపి, సీపీఐ జిల్లాకార్యదర్శి విజయరాములు, ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి కుతుబ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, అజయ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉపాధ్యాయ బృందం సుజాత, కళ్యాణి, వనజ, రంజాబి తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని మాజీ ఎంపీటీసీకి గాయాలు

కొత్తకోట రూరల్: రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలైన ఘటన శనివారం సాయంత్రం కొత్తకోటలో చోటు చేసుకుంది. కొత్తకోట ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పాలెం తాజా మాజీ ఎంపీటీసీ పెద్ద నర్సన్న ఉదయం గ్రామం నుంచి ఆటోలో కొత్తకోటకు వచ్చి పని ముగించుకుని సాయంత్రం గ్రామానికి వెళ్లేందుకు ఆటో స్టాండ్ వద్దకు రోడ్డు దాటుతున్నాడు. వనపర్తి నుంచి ఆత్మకూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు బస్టాండ్ లోపలి నుంచి బయటకు వస్తున్న క్రమంలో డ్రైవర్ అజాగ్రత్త వలన బస్సు పెద్ద నర్సన్నను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే బాధితుడిని పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్‌కు తీసుకెళ్లారు. పెద్ద నర్సయ్య కుమారుడు మహిబూబ్ ఫిర్యాదు మేరకు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

25 ట్రిప్పుల ఫిల్టర్ ఇసుక సీజ్

సాక్షి ఎఫెక్ట్..



ఫిల్టర్ ఇసుకను సీజ్ చేస్తున్న తహసీల్దార్ లక్ష్మీదేవి, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని కేశంపేట పాత తండా సమీపంలో 25 ట్రిప్పుల ఫిల్టర్ ఇసుకను శనివారం తహసీల్దార్ లక్ష్మీదేవి సీజ్ చేశారు. శనివారం సాక్షి దినపత్రికలో 'రేవల్లిలో యథేచ్ఛగా ఫిల్టర్ ఇసుక దందా' అన్న శీర్షికన కథనం ప్రచురితం అయింది. స్పందించిన రేవల్లి రెవెన్యూ, పోలీసు అధికారులు తహసీల్దార్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కేశంపేట పాత తండా ఫిల్టర్ ఇసుక తయారు చేసే స్థలాన్ని పరిశీలించారు. ఫిల్టర్ చేసిన 25 ట్రిప్పుల ఇసుకను ఆంగోతు జాంప్లనాయక్‌కు చెందినదిగా గుర్తించిన తహసీల్దార్ సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. తొందర్లోనే ఇసుక వేలం వేస్తామని, ఆసక్తి గలవారు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

రాకెట్ సైన్స్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రఘువర్మ

వనపర్తి రూరల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి విభిన్న అంశాలపై అవగాహనను ఏర్పర్చుకోవాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) రిటైర్డ్ ఇంజినీర్ డాక్టర్ తెలగమల్ల రఘువర్మ పేర్కొన్నారు. ఆయన శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్పేస్, ఇంజినీరింగ్, ఎరోనాటికల్ ఇంజినీరింగ్ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రఘువర్మ రాకెట్, ఉపగ్రహాలను కక్షలోకి పంపించే విధానాలలో ఉపయోగించే గణిత ఫార్ములాను, అక్షాంశ, రేఖాంశాలను వినియోగించే అంశాలను స్మార్టు బోర్డు ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత రఘువర్మను హెచ్ఎం నాగేందర్ ఉపాధ్యాయులతో కలిసి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ హనుమంతు, ఉపాధ్యాయులు కవిరాజ్‌గౌడ్, ఎల్లస్వామి, కురుమయ్య, మేఘారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కొండలయ్య, కృష్ణమూర్తి, నరసింహ, సుగుణాదేవి, కరుణాదేవి, అనసూయదేవి, పద్మమ్మ, బుచ్చమ్మ, మద్దమ్మ, లెక్చరర్ వెంకటకృష్ణ, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కల్వరాల విద్యార్థులు

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు వారధి ఫౌండేషన్ సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రిషిత, సుమేర, భవిశ తమ పాఠశాల నుంచి ఆన్‌లైన్ ఉపన్యాస పోటీలో రాష్ట్రస్థాయిలో చిన్న కుటుంబాలు ఆవశ్యకత అనే అంశంపై ఉపన్యసించారని ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధనాచారి అన్నారు. విద్యార్థులు ప్రతిభ కనబరచడంలో సహకరించిన ఉపాధ్యాయులు జితేందర్, శ్రీనివాస్‌రెడ్డిని ఆయన అభినందించారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు ఇంటి వద్దే విద్య



మాట్లాడుతున్న ఐఈ జిల్లా కోఆర్డినేటర్ యుగంధర్

గోపాల్‌పేట: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఇంటి వద్దనే విద్య అందిస్తున్నామని, వారి ఇళ్లను ఎప్పటికప్పుడు సందర్శించి పాఠాలు బోధిస్తున్నామని జిల్లా ఐఈ కోఆర్డినేటర్ (ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్) యుగంధర్ అన్నారు. శనివారం ఆయన రేవల్లి మండల కేంద్రంలోని హేమంత్ అనే విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థి నేర్చుకునే పాఠాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రతిరోజు కొందరిని ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో విద్యను బోధిస్తామని, ప్రతి శనివారం విద్యార్థుల ఇంటి వద్దకే వెళ్లి పాఠాలు బోధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీ మానిక, సీఆర్‌పీ రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన చరణ్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

ఆత్మకూర్: రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఆత్మకూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి చరణ్‌కుమార్ ఎంపికయ్యాడని జీహెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ తెలిపారు. గద్వాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ అండర్ 17 బాలుర ఫుట్‌బాల్ విభాగంలో చరణ్‌కుమార్ అత్యంత ప్రతిభ చూపి, రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 3, 4, 5వ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ బాలరాజు, ఫిజికల్ డైరెక్టర్ సంతోషి, కోచ్ ఖాదర్ తదితరులు విద్యార్థి చరణ్‌ను అభినందించారు.

నృత్య పోటీల్లో కేతేపల్లి విద్యార్థులు



విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

పాన్‌గల్: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధన సంస్థ, జనాభా విద్య విభాగం, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీల్లో కేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ఉపాధ్యాయులు శనివారం తెలిపారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి రూ.1,200 నగదు బహుమతి అందుకున్నారు. 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారని తెలిపారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు గోపాల్‌ను, ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాసులు అభినందించారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

బస్తీ దవాఖానాలో దొంగల బీభత్సం

ఆత్మకూర్: జాతరమైదానం మినీ స్టేడియంలోని బస్తీ దవాఖానాలో దుండగులు బీభత్సం సృష్టించారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మినీ స్టేడియం భవనంలో ఏరియా బస్తీ దవాఖానాను గతంలోనే అధికారులు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం బస్తీ దవాఖానా తలుపులు తెరిచి ఉండడంతో వాకింగ్‌కు వెళ్లిన పలువురు గమనించి ఇరుగుపొరుగుకు సమాచారం అందించారు. తలుపులు ఇరగొట్టి గదిలోని మందులు, సామాన్లు చిందరవందరగా పారవేయడంతో పాటు కొన్ని వస్తువులను ధ్వంసం చేశారని స్థానికులు తెలిపారు. ఇది వరకే బాలుర ఉన్నతపాఠశాలలో దొంగలు కంప్యూటర్‌ను ఎత్తుకెళ్లారని, పాఠశాలల వద్ద రాత్రిళ్లు తాగుబోతులు మద్యం ఖాళీ సీసాలను పగులగొడుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు రాత్రిళ్లు పెట్రోలింగ్ నిర్వహించి ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జయప్రదం చేయండి

ఆత్మకూర్: పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం 50 వసంతాల స్వర్ణోత్సవాలను ఈనెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నామని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. శనివారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో రాజు, రాజన్న, సంజయ్, మణికంఠ, అనిల్, చారి, జగదీష్, జిలాని పాల్గొన్నారు.

అమరచింత: హైదరాబాద్‌లో నిర్వహించే పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను పట్టణంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో ఆ సంఘం జిల్లా సహ కార్యదర్శి సంజయ్ ఆవిష్కరించారు.